# మనసులు కలిసిన వేళ!

''ఏమిటి? ఏమైంది పీ కు? ఎప్పుడూ అదే యావా?'' అసహ్యంగా ము ం పెట్టింది సంధ్య.

ఆ చూపులకే సగం నీరు రిపోయాడు మాధవ్.

''ఈ మగాళ్ళకి ఇదో జబ్బు. కెక్కగానే ఆడది కావాలి. ఏమైనా తప్పదుగదా! త్వరగా కానిచ్చుకోండి. మళ్ళీ తెల్లారే లేవాలి నేను. ఈ వెట్టి చాకిరీకి, మగాడి అవసరం తీర్చడానికి మాత్రమే ఆడాళ్ళని సృష్టించినట్టున్నాడు ఆ బ్రహ్మదేవుడు'' చిరాగ్గా అంటూనే అతనికి అనువైన రీతిలోకి సర్దుకుందామె.

ఆ మాట తీరుకి పూర్తిగా నీరు కారిపోయాడు మాధవ్. పక్కకు తిరిగి కాళ్ళు ముడుచుకు పడుకున్నాడు.

''ప్రతి మాటకూ అలకలో కటే. ఇదిగో త్వరగా వస్తే రండి. లేకపోతే లేదు. దీనిక్కూడా గడ్డం పుచ్చుకు బతిమాలమంటే నా వల్ల కాదు'' విసురుగా తనూ మరో పక్కకు తిరిగి ముసుగు తన్నింది సంధ్య.



**కట్నేని వేంకట కృష్ణారావు**

★★★

అలానే కళ్ళార్పడం మరిచి మరీ చూస్తుండిపోయాడు మాధవ్.

ఆమెను చూస్తుంటే తెలుగు ప్రబంధాలలోని శృంగార నాయికలు గుర్తొస్తున్నారతనికి. పెద్దనగారి వరూధిని కప్పుర విడెము చేతపట్టి ఏవేవో మధుర భావాలకు ప్రేరణగా నిలిచినట్టు తోస్తోంది. శృంగార నైషధం సజీవమై మనసు తెరమీద నడకలు సాగిస్తోంది. ముద్దుపళని స్త్రీ-నస్లే నిర్వహిస్తున్నట్టు మనసు నిండా ఏవేవో భావాలు తొక్కిసలాడుతున్నాయి పెదవుల తలుపులు తెరుచుకుని నాలుక వంతెన మీదుగా జాలువారడానికి.

నవ్విందామె. ముత్యాల వాన కురిసింది. ఒక్క అడుగు వేసింది. రాజహంస నర్తించింది. అతని బిడియం పోగొట్టడానికన్నట్టు కువకువలాడుతూ పలికింది గాలివీణ తీవెలైనట్టు నాదాలు పలికింది సుస్వరాల రాగాలుపోతూ.

ఆమె చూపు బాణమైంది. మల్లెపూలదండ చాపమైంది. అతని గుండె గాయమైంది. ఆలస్యమెందుకన్నట్లుగా మన్మథుడు కన్నుగీటాడు. కానివ్వమన్నట్టు రతీదేవి కింది పెదవి మునిపంట నొక్కి పెట్టింది.

మబ్బులు తొలుగుతున్నాయి ఒకటొకటిగా మెల్ల మెల్లగా. అతనిలోని సహనానికి పరీక్ష

ఆడల్ట్స్ ఓన్లీ కథ! **A**

పెడుతూ ఆమెలోని అందాలు బహిర్గతమ ున్నాయి. కొద్దికొద్దిగా ఆ అనుభ
వాన్ని హృదయానికి పట్టించుకుంటూ అ ు ఆ సౌందర్యాన్ని ఆస్వాదిస్తున్నాడు.

ఆమె పాలరాతి శిల్పమైంది. రేకులు వి ర అందమైన గులాబీ పువ్వైంది. ఆమె
శరీరం అతనికి ఆహ్వానమైంది.

అతని చూపులు ఆమె సౌందర్యాన్ని త ుతూనే ఉన్నాయి. ఆ దాహం తీర
నిది. తాగిన కొద్దీ తాగాలన్పించేది.

విచిత్రం! ఆమె అందం అనితరం. ఆ ో అనుభవం ఒక అదృష్టం. అది ఒక
అపురూప స్మృతి అవుతుంది ఎప్పటికీ.

అది అతనికి తెలుస్తూనే ఉంది. అయి ఏదో బంధం అడ్డు తగులుతోంది.
అతను ముందుకు సాగకుండా ఏవో సంకెల నిలువరిస్తున్నాయి.

ఆమె గమనిస్తూనే ఉంది అతని ప్రతి క ికనూ. అతను పూర్ణపురుషుడే.
అందుకు సందేహం లేదు. మరి ఈ పరిస్థి ఆమె అనుభవం ఆమె
కెంతో నేర్పింది. ఎందుకో ఆమె పెదవులపై రునవ్వు వెలి
సింది. అలా నవ్వుతూనే నేలజారిన వలువ ు ఒక్క
క్కటిగా ఆచ్ఛాదించుకొంది.

చిత్రం! అతని కంటికి ఆమె ఇప్పుడు ఇంకా... ఇంకా అందంగా కన్పిస్తోంది. వస్త్ర చాటున అలరిస్తూ మురిపిస్తున్న ఆమె అందాలు ఇప్పుడు ద్విగుణీకృతమౌతున్నాయి. నగ్నంగా ఆమె పాలరాతి శిల్పమైతే ఇప్పుడు కుప్పబోసిన పూలరాశిలా, మంచు బిందువులు ఆచ్ఛాదించిన ముద్దబంతి పూవులా అనిపిస్తోంది.

ప్రేమగా అతన్ని తన ఒడిలోకి తీసుకుం
ఆప్యాయంగా అతని శిరస్సును తనకు హత్తు

## బాబోయ్ రీమా

**పెన్ను చేతిలో వుంది కదాని, ఇష్టమున్నట్టు స్టేట్‌మెంట్స్ రానేస్తుంటారు. వీళ్లకిదేం అలవాటో? నాకో బోయ్‌ఫ్రెండ్ వున్నాడని, అతన్నే పెళ్లిచేసుకుంటున్నాననీ, సిని మాలు వదిలేస్తున్నాననీ రాశారు కొందరు. కానీ అవన్నీ నిజం కాదు. నాకు అప్పుడే పెళ్లేంటి? ఇంకా చాలా మంది హీరోలతో చెయ్యాలి నేను. నెంబర్ వన్ కావాలి. చాలా చాలా పనులున్నాయి. కాస్త రానే వాళ్లు పెన్ను దగ్గర పెట్టుకుని రాస్తే మంచిది... అంటూ మండిపడిందట రీమాసేన్.**

**అయినా నిప్పులేనిదే పొగొస్తుందా? చెప్పండి!**



కుంటూ అడిగింది మంద్ర స్వరాన...

''మీ భార్య గుర్తొస్తోంది కదూ''

''అవును'' అతను ముఖం దాచుకున్నాడు.

''మరి భార్యాభర్తల బంధానికి అంతగా విలువిచ్చే మీరు ఇలా నా దగ్గరకు రావడం తప్పు కదూ!'' అందామె తప్పొప్పులు చెబుతున్న ఉపాధ్యాయినిలా.

''నా భార్య ఒక జడపదార్థం'' ఫిర్యాదు చేస్తున్నట్టుగా చెప్పాడు మాధవ్.

నవ్వించామె వెన్నెల జల్లులా.

''మొదట్నించీ అంతేనా?''

''కాదు. మొదట్లో బాగానే సహకరించేది. ఈమధ్యే అదో తప్పనిసరి తద్దినంగా భావిస్తోంది. నేను దగ్గరకొస్తోంటేనే ముఖం చిట్లించుకుంటోంది'' సంధ్య ప్రవర్తన గుర్తొస్తోంటే ముఖం మ్లానమై పోయిందతనికి.

''ఆమె అలా తయారవడంలో మీ పాత్ర ఏమిటో ఆలోచించారా ఎప్పుడైనా?'' అడిగింది మృదువుగా.

''నాదేం తప్పు లేదు. చెప్పుకోకూడదుగాని అందులో నేను చాలామంది మగాళ్ళకన్నా పదాకులు ఎక్కువ చదివిన వాణ్ణే. ప్రబంధాలు జీర్ణం చేసుకున్న వాణ్ణి. వాత్స్యాయనుణ్ణి అర్థం చేసుకున్న వాణ్ణి'' ఆత్మవిశ్వాసంతోపాటుగా గర్వమూ తొంగి చూసింది అతని మాటల్లో.

ఆమె నవ్వింది మళ్ళీ. గుడ్లొచ్చి పిల్లనెక్కిరిస్తోంటే పిల్ల చూసే చూపుల్లా వున్నాయామె చూపులు.

''ఏం అలా చూస్తున్నావు. నేను అబద్ధాలు చెప్తున్నానని నీ అనుమానమా'' ఉడుక్కున్నాడతను.

నవ్వుతూనే అందామె ''కాదు. మీరు సగం నిజమే చెప్తున్నారన్పిస్తోంది నాకు. అవునూ పడగ్గదిలో తప్ప బయట మీ ఆవిణ్ణి ప్రేమించారా మీరెప్పుడైనా?''

''అంటే?'' అడిగాడతను అయోమయంగా చూస్తూ.

''మీ గురించి మీరు ఎప్పుడైనా మీ ఆవిడకు తెలియజేసుకున్నారా. అట్లాగే మీ ఆవిడ గురించి మీరు తెలుసుకున్నారా''

''నాకు నువ్వడిగేది అర్థం కావడం లేదు'' నిజాయితీగా అన్నాడతను.

''సరే. ఉపన్యాసాలివ్వనుగాని భార్య అంటే మీ సాటి మనిషనీ, మీ ప్రాణ స్నేహితుణ్ణి మీరెలా గౌరవిస్తారో, అతని ఇష్టాల కోసం మీరెలా ఎడ్జస్టవుతారో, అలానే భార్యతోనూ సర్దుకుపొమ్మనీ, భార్య అంటే ఆడది మాత్రమే కాదనీ, పడగ్గదిలో మాత్రమే ప్రేమించదగింది కాదనీ మాత్రం చెప్తున్నాను. ఎప్పుడూ గుర్తుంచుకోండి స్త్రీని శరీరంతో కాదు అర్థం చేసుకోవలసింది, మనసుతో అర్థం చేసుకోవాలి అంతే. మీరు భావుకులు గదా! అర్థం చేసుకునే ఉంటారు. మళ్ళీ ఇక్కడకు రావలసిన అవసరం మీకు కలగదనీ అనుకుంటున్నాను'' అందామె.

అతను ఆలోచనలో పడ్డాడు. అక్కడా... అక్కడి నుంచి బయటకు వచ్చాక కూడా.

★★★

''హాయ్. గుడ్‌మార్నింగ్ సంజూ'' ఆమె జుత్తు సరిచేస్తూ, నుదుటన ఓ ముద్దు ముద్రిస్తూ అన్నాడతను.

నిద్రకళ్ళతో అతని వంక అనుమానంగా చూసి అతని కళ్ళలో కన్పిస్తున్నది 'ఆ'కోరిక తాలూకా ప్రేమ కాదని గ్రహించాక తనూ 'గుడ్‌మార్నింగ్' అని ముక్తసరిగా చెప్పి బాత్‌రూం వైపు నడిచింది సంధ్య.

''సంధ్యా! బయటకు వెళ్తున్నాను. కూరగాయలేం తెమ్మంటావు'' అరగంట తర్వాత వంటింట్లోకి వచ్చి మరీ అడిగాడు మాధవ్.

ఆశ్చర్యంగా చూసిందతని వంక సంధ్య.

అతను తెచ్చిన వస్తువులే వాడాలి. అతను తెస్తే అవే వండాలి. తను ముచ్చట పడి ఏ బెండకాయలో తెమ్మంటే జిగురనీ నరనీ వంద వంకలు పెట్టి తనది చెత్త టేస్టని తీర్మానించి మరీ అయిష్టాన్ని వ్యక్తం చేసే మనిషి ఈ వేళ ప్రత్యేకంగా ఏం తేవాలని నన్నడుగుతాడేం అనుకుంది. అయినా

''బెండకాయలు లేతవి చూసి ఓ అరకిలో

## బ్యాకయిపోయిన విజయశాంతి

'శీను' ఎన్నాళ్ళకీ విడుదల కాకపోయె!
'సాహసబాలుడు-విచిత్రకోతి' మరుగున పడిపోయె!
అమ్మోరుగానైనా వేస్తే దశ మారుతుందనుకుంటే అవీ అంతంత మాత్రమే!
అందుకే మళ్ళీ మెషిన్‌గన్ పట్టుకోక తప్పదనుకుందో, ఏమో విజయశాంతి, బ్యాకయిపోతూ ఓ పోలీసాఫీసర్‌గా నటించేస్తోంది. ఎమోషనూ, సెంటిమెంట్, ఎక్స్‌యిట్‌మెంటూ...అన్నీ అన్నీ... కలగలిపే ఓ సినిమాను చేస్తోంది.



తెండి'' అనేసింది ఏం అంటాడో విందామనుకుంటూ.

''అలానే'' అంటూ వెళ్ళిపోయాడు హుషారుగా ఈలేసుకుంటూ వెళ్తూ వెళ్తూ ఆమెనోసారి దగ్గరకు లాక్కుని హృదయానికి హత్తుకున్నాడు కూడా.

'ఏమైందీవేళ ఈ మనిషికి' వింతగా చూసింది సంధ్య. అసలతను పగటివేళ భార్యను పట్టించుకునే రకం కాదు. రాత్రులు రుచులు కోరతాడు గాని పగలు భార్యంటే అతనికి తట్టేది పనిమనిషనే భావమే.

సాయంత్రం మల్లెపూలతో గుమ్మంలో వాలిపోయాడు. మాధవ్ మల్లెపూలు తేవడం విశేషం కాదు. అవి రోజూ తెస్తాడు. ఈవేళ అతని చేతిలో సినిమా టికెట్లున్నాయి. అవీ సంధ్య అభిమాన హీరో నటించిన తాజా చిత్రం తాలూకువి. నిన్ననే విడుదలైందా సినిమా. అమితమైన ఫాలోయింగ్ ఉన్న ఆ హీరో నటించిన సినిమా టికెట్లు రెండో రోజునే సంపాదించగ్గలడం నిజంగా గొప్పే.

కళ్ళు విప్పార్చుకుని చూసింది సంధ్య ముందు టికెట్ల వంకా, ఆ తర్వాత మొగుడి వంకా. 'నడ్డి వంగని హీరో, గూని హీరో' అని వంకలు పెట్టే పెద్దమనిషి పెళ్ళాం ఇష్టాన్ని మన్నించడం ఎప్పుడు నేర్చాడా అని.

సినిమాకు అరగంట ముందే బయల్దేరారిద్దరూ స్కూటరు ఇంట్లో పారేసి నడుచుకుంటూ మరీ. అదీ ఆమెకు ఇష్టమే. భర్తతో నడక అదీ సినిమా హాలుకి. అది ఈమధ్య కలే అయిపోయిందామెకు. మాధవ్‌కు నడకంటేనే పరమ బద్ధకం.

''ఇదంతా ఈరోజు మురిపమేనేమో'' అనుకుందామె ఆ రాత్రి భర్తతో 'మౌనంగానే' సహకరించాక నిద్రపోతూ.

కాని ఆమె అనుమానం తప్పే అయింది. రెండు వారాలు గడిచిపోయాయి. మాధవ్ ప్రవర్తనలో మార్పేమీ రాలేదు. పైగా అతని సమస్యలు సంధ్యతో చర్చిస్తున్నాడు. ఆమె ఇబ్బందులు అడిగి తెలుసుకుంటున్నాడు. ఆమె అభిప్రాయాలకు, ఇష్టాలకు విలువ ఇస్తున్నాడు. తాను చెప్పిందే వేదమని పట్టుబట్టడం లేదు ఇదివరలోలా.

ఇంతకాలం చేసిన కాపురంలో అతని ఇష్టాలకు ఆమె ఒదిగిపోయింది తనకిష్టం ఉన్నా లేకున్నా ఇప్పుడు ఆమె ఇష్టాలు తెలుసుకుని మరీ అవి తీరుస్తున్నాడు. ఆ ఇష్టాలు తీర్చడంలో తనకేమన్నా ఇబ్బందులుంటే ఆ విషయం సున్నితంగా చెప్తున్నాడు.

ఆమెకిదంతా కొత్తగా ఉంది. భర్తలో ఈ మార్పు సంధ్యలో నూతనోత్సాహం నింపుతున్నది. వంటింట్లో మాధవ్ చేసే చిన్న చిన్న సహాయాలు, ఆ సహాయాల మధ్య అతను చేసే చిలిపి పనులు, డ్రాయింగ్ రూంలో అతను తనను సలహాలు కోరే విధానం, హాల్లో తమ ఇద్దరి ఇబ్బందుల గురించి, అవసరాల గురించి పరస్పరం చర్చించుకోవటం ఆమెని బెడ్‌రూంలో ప్రభావితం చేస్తున్నాయి.

అతడిప్పుడు కేవలం ఆమె భర్తే కాదు. సహచరుడు. ప్రాణస్నేహితుడు, తన మనిషి. అందుకే ఆమె ఆ సామ్రాజ్యంలో ఆ నాలుగు గోడల మధ్య తనను తాను శరీరంతోనే కాదు మనసుతో కూడా అర్పించుకుంటోంది అతనికి. ఆమె ఉప్పొంగిన గోదావరి అవుతుందక్కడ. ఆమెలో ఆ పాత నిర్లిప్తత, ఆ విసుగు అన్నీ కొట్టుకుపోయాయి. ఆ వరద ప్రవాహంలో ఆమె ప్రేమామృత ధారలలో అతడు పూర్తిగా తడిసిపోతున్నాడిప్పుడు తనను తాను, తన ప్రత్యేకతను, తన ఉనికిని పూర్తిగా ఆమెలో కలిపేస్తున్నాడు.

ఇప్పుడు ప్రతి రాత్రి వసంతరాత్రే ఇద్దరికీ. రాత్రే కాదు సుమా! పగలూ పరమానందకరమే. ఇప్పుడు వారి దాంపత్యంలో చిరాకులూ, పరాకులూ పాత మాటలు. మనసులు కలిసిన దాంపత్యం వారిది. ఆ దాంపత్యంలో వారు పొందేది దివ్యానందం. అది మాటలకందని అలౌకికానందం. ఆ ఆనందం వాళ్ళు వేర్వేరుగా ఉన్నప్పుడు కూడా... వాళ్ళ మనసుల్ని ఆనందభరితం చేస్తూనే ఉంటోంది. వాళ్ళలో నిత్యనూతన ఉత్తేజం నింపుతూనే ఉంటోంది. అందుకే మాధవ్ హృదయంలో ఎప్పుడూ మెదులుతూ ఉంటోందో మాట.

అది 'స్త్రీని శరీరంతో కాదు అర్థం చేసుకోవలసింది మనసుతో అర్థం చేసుకోవాలి' అని.

అవును. ఈ మాట 'ఆమె' చెప్పిందే. అందుకే ప్రతి సంవత్సరం ఆరోజు... 'ఆమె' తన మనసు పొరలు తుడిచిన రోజు, ఓ పూల గుత్తి గులాబీలతో ప్రత్యేకంగా తయారు చేయించి పంపుతూ ఉంటాడు 'ఆమె'కు కృతజ్ఞతగా, తన మనసే జోడించిన చేతుల పుతుండగా.

☆